మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 3 సెప్టెంబరు 2024 పేజీలు 8

## ఆలంపూర్ మున్సిపాలిటీ పాలకమండలి
# అడ్రస్ చెప్పండి

- మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్న కనిపించని చైర్పర్సన్
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులపై సంతకాల కొరకు నిరీక్షణ
- వైస్ చైర్మన్‌కు ఇన్చార్జి ఇవ్వాలని లబ్ధిదారుల వేడుకోలు



**అలంపూర్ మేజర్ న్యూస్:** షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి దరఖాస్తుల పై చైర్పర్సన్ సంతకాలు చేయించుకోవాలని గత 25 రోజుల నుండి లబ్ధిదారులు మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ కార్యాలయంకు రావడంలేదని మున్సిపల్ పాలకమండలి అడ్రస్సులు చెప్పాలని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీలోని పాలకమండలి సభ్యులు ఆలంపూర్ మున్సిపాలి టీలో ఉండి ప్రజలకు కావలసిన పనులను సమస్యలను తీర్చాల్సిన చైర్పర్సన్ పాలకమండి సభ్యులు సమస్యలను పట్టించుకోకపోవడంతో మునిసిపాలిటీకి సమస్యలపై వచ్చిన లబ్ధిదారులకు చేదు అనుభవం ఎదురవు తుందని చెప్పవచ్చు. పేద ప్రజల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెళ్లిళ్లు జరుగుతే వారికి ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రభుత్వం ఒకవైపు సిద్ధంగా ఉన్న వారి సమస్యలను పట్టించుకోవాల్సిన బాధ్యత ఆయా మున్సిపాలిటీలోని ఉన్న చైర్పర్సన్ పాలకమండలి అధికారులు పరిష్కరించి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్న కానీ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను పట్టించుకోకుం డా ప్రజల సమస్యలను గాలిలోకి వదిలి వేస్తున్నారని పాలకమండలి చైర్పర్సన్ పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేద ప్రజలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెళ్లిళ్లు చేసి ప్రభుత్వం నుండి కొద్దిగా ఆర్థిక సాయం వస్తుందని ఆలోచనతో దరఖాస్తులను ఆయా అధికారుల దగ్గరకు వెళ్లి దరఖాస్తులు కావలసిన సంతకాలను చేయించుకోవడా నికి కాళ్ల రిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులపై పాలకమండలి సభ్యులు చైర్పర్సన్ పై మండిపడుతు న్నారు. గత 25 రోజుల నుండి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులను చేత పట్టుకుని ఉదయం సాయంత్రం ఆలంపూర్ మున్సిపాలిటీలోని చైర్పర్సన్ సంతకం కొరకు తిరుగుతూ ఉన్న అటు పాలకమండలి సభ్యులు కానీ ఇటు అధికారులు కానీ వారి సమస్యను పరిష్కరించడంలో విపులమవుతున్నారని ఆరోపణలు దండిగా వినబడుతు న్నాయి. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెళ్లిళ్లు చేసిన సమయం దాటిపోతుందనే భయం పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రులలో ఆందోళన చెందుతున్నారని కేవలం దరఖాస్తులపై చైర్పర్సన్ సంతకం కొరకు దాదాపు చాలామంది లబ్ధిదారులు దరఖాస్తులు నిలిచిపోయా యని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 25 రోజుల నుండి ఆలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయంకు వెళ్లి సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలు పరిష్కారం కావడం లేదని లబ్ధిదారులు తెలిపారు. దేవుడు కనికరించిన పూజారి మాత్రం కనికరించడం లేదని దరఖాస్తులు అందరి అధికారుల సంతకాలు పూర్తయిన కేవలం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సంతకం కాకపోవడంతో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి దరఖాస్తులన్నీ మూలనపడే అవకాశం ఉందని లబ్ధిదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలలో ప్రజల సమస్యలను దగ్గర నుండి తీరుస్తామని గొప్పలు చెప్పుకొచ్చిన నాయకులు ఎన్నికలలో గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు విఫలమవుతున్నారని గెలిచిన పాలకమండలిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించలేని పాలకమండలి మున్సిపాలిటీలో నెలకొన్నారు పెద్దపద్య సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకమండలిలో ప్రజలకు

మిగతా 2లో

## మోతీనగర్ అండర్ బ్రిడ్జి
# సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- ఆర్‌వోబి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుపై పరిశీలిస్తాం
- వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎంపి, ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** భారీ వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వరద ప్రభావిత ప్రాంతాలను సోమవారం మహబూబ్‌నగర్ ఎంపి డి.కె.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించారు. మోతీనగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వరద అక్కడి పరిస్థితులను పరిశీలించిన ఎంపి డి.కె.అరుణ మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అదే విధంగా ఆర్‌వోబి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుపై పరిశీలిస్తామన్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్నందున్న వర్షాలు కురిసిన ప్రతిసారి అండర్ బ్రిడ్జిలో నీరు నిలుస్తున్నట్లు స్థానికులు నాయకులకు చెప్పారు. ఆర్‌వోబి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం వాటా తీసుకోస్తే రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి సమస్య త్వరగా పరిష్కారం అయ్యేల చూస్తామన్నారు. అవరమైతే ఈ విషయంలో కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడతానని భరోసా ఇచ్చారు. రైల్వే బ్రిడ్జి కింద నీరు ఆగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వరదబాధితులు అధైర్యపడవద్దని సాధ్యమైనంత వరకు వారికి పునరావాసం కల్పించడానికి కృషిచేస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం జరిగేల చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్

మిగతా 2లో

# బాధితులను ఆదుకుంటాం

- పంట నష్టం పై ప్రజలతో చర్చ - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్‌రాజేష్ రెడ్డి సోమవారం పరిశీలించారు. తిమ్మాజిపేట, తాడూరు, బిజినపల్లి తదితర మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించి నష్టపోయిన బాధితులను వెంటనే ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాతావరణ శాఖ సూచన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో జీవనం సాగించాలని కోరారు. సోమవారం నియోజకవర్గంలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో అకాల వర్షాలకు నేలమట్టమైన ఇండ్లను పరిశీలించి బాధితులకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సత్తన్న అజయ్ విజయ్ శివయ్య నివాస గృహాలను పరిశీలించి వెంటనే వారిని ఆదుకోవాలని తాహసిల్దారును ఆదేశించారు. అధికారులు వెంటనే శిథిలావస్థలో ఉన్న నివాస గృహాలను పరిశీలించి అందులో జీవనం సాగిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పహరి గోడ ను పరిశీలించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక ఎంఈఓ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గౌరిట గ్రామంలో పెద్ద చెరువు తెగిపోయి చెరువు కింద నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్ట నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.నేరెళ్లపల్లి గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అలుగు పారుతుండడంతో ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని జలపూజలు నిర్వహించారు.



మిగతా 2లో

# అప్రమత్తంగా ఉండండి

- వర్షాల వల్ల ప్రభావితం అయిన రోడ్లు, కాలువలు మరమ్మతులకు చర్యలు తీసుకోండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి అందరూ మండల, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల వల్ల జరిగిన నష్టాలు, ప్రస్తుతం అత్యవసరంగా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మరో రెండుమూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇప్పటి వరకు జరిగిన నష్టాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపు సాయంత్రంలోగా సమర్పించాలని సూచించారు. రోడ్ల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు వేగంగా జరగాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరం అయిన వాటికి నోటీసులు ఇచ్చి కులగొట్టాలని చెప్పారు. ఇప్పటికే వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్ల యజమానులు నుండి పరిహారం కొరకు దరఖాస్తులు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పంచనామా, జి.పి.ఎస్ ఫోటోలు తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాల్సినదిగా సూచించారు. రిలీఫ్ క్యాంప్‌కు తరలించిన వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఇకనుండి మంగళవారం, శుక్రవారం వారానికి రెండు రోజులు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. స్థానిక ఎన్నికల సన్నద్ధత లో భాగంగా వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ సిద్ధం చేసి ముసాయిదా ఎలక్టరల్ రోల్ సెప్టెంబర్ 6వ తేదీన అన్ని గ్రామపంచాయతీ భవనాల్లో, ఎంపీఒ, ఎంపీడీఓ, డి.పి.ఓ కార్యాలయాల్లో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10వ తేదీన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి ఎలక్టరల్ రోల్ పై వివరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఒలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్రస్ చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పై చైర్పర్సన్ సంతకం పెట్టాల్సిన దరఖాస్తులకు చైర్పర్సన్ అందుబాటులో లేకపోతే ప్రస్తుతం వైస్ చైర్మన్ కు ఇన్చార్జి ఇచ్చి షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల సంతకాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను లబ్ధిదారులు కోరుతున్నారు. లేకపోతే లబ్ధిదారులు అంతా కలిసి అలంపూర్ మున్సిపాలిటీ ముందు ధర్నా చేయవలసి ఉంటుందని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. హిమాపురం గ్రామానికి చెందిన కాజా బాషా అనే వ్యక్తి తన కూతురు రబియా బేగం కు వివాహం చేసి చాలా రోజులైంది అని షాది ముబారక్ దరఖాస్తు పై చైర్ పర్సన్ సంతకం కొరకు ఆలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయానికి గత 20 రోజుల నుండి తిరుగుతున్న చైర్పర్సన్ అందుబాటులో లేదని తెలిపారు.

## సమస్యకు త్వరలో శాస్వత పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)



పలువురు కౌన్సిలర్స్ పాల్గొన్నారు. **పేదల ఇళ్లు కూల్చడం అన్యాయమే..** పాలకొండ శివారులో ఉన్న ఆదర్శనగర్‌లో అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పేదల ఇళ్ళను కూల్చడం అన్యాయం అని ఎంపి డి.కె.అరుణ మండిపడ్డారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడతానన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. వికాలాంగులు, నిరుపేద బాధితులను పరామర్శించి ఓదార్చారు. కేవలం 75 గజాలలో షెడ్డు వేసుకుంటే ఓర్వలేకపో తున్నారని అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన కింద వీళ్ళందరికీ తొలిప్రాధాన్యాత ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు

## 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలి

### - జిల్లా కలెక్టర్. విజయేందిర బోయి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** భారీ వర్షం కారణంగా నీట మునిగిపోయిన మండలంలోని పెద్ద వడ్డెమాన్ 33/ 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెద్ద వడ్డేమాన్ వద్ద ఉన్న 33 /11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. కాగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వడ్డేమాన్ 33/11 కె వి సబ్స్టేషన్ లోపలికి వరద నీరు ప్రవేశించి సబ్ స్టేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. అంతేకాక సబ్స్టేషన్ లోని బ్యాటరీలు సైతం పనిచేయ కుండా అగి పోయాయి. సబ్ స్టేషన్ లో చేరిన నీటిని వెంటనే పంపులా ద్వారా బయటికి పంపించాలని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే సబ్స్టేషన్ నుండి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక బ్యాటరీ లు సైతం కొత్తవి ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట చిన్న చింతకుంట మండలం ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసిల్దార్, సి.కృష్ణయ్య ఎంపీఓ అనిల్ కుమార్, విద్యుత్ ఏ ఈ సురేష్ బాబు. మండల గిర్ధవర్ శశికిరణ్. సీనియర్ అసిస్టెంట్ క్రాంతి గౌడ్. తదితరులు ఉన్నారు.

## బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)



అనంతరం పంట నీట మునిగిన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకృతి విలయతాండవం చేయడం వల్ల కొంత నష్టం వాటిల్లిందని అధికారులు వెంటనే నివేదికలు తయారు చేసి బాధితుల వివరాలతో అందించాలని కోరారు. రైతులు మనోధైర్యం కోల్పోవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు తిమ్మాజిపేట మండల కేంద్రంలో మ్మెల్యే ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో తిమ్మాజిపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత ఇనుప సామాన్ల వేలం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు పాత ఇనుప సామాన్లు, పాత మంచాలు, టేబుల్స్, కుర్చీలు, హాస్పిటల్ ఇతర పరికరాలు ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు వేలం వేయనున్నట్లు జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.వినోద్‌కుమార్ తెలిపారు. ఈవేలంలో పాల్గొనేవారు 1000/- రూపాయలు డిపాజిట్‌చేసి పాల్గొనవలసిందిగా తెలిపారు.

# త్రిఫ్ట్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టిన పథకంలో ముఖ్యమైనది త్రిఫ్ట్ ఫండ్ (చేనేతకు చేయూత పథకం) చేనేత కార్మికుడు నెలవారీగా సంపాదన ఆదాయంలో 8% బ్యాంకు ఖాతాలో జమ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 16% డబ్బులు కార్మికులు జమ చేసిన ఖాతాలో జమ చేయనుంది. ఈ త్రిఫ్ట్ ఫండ్ పథకం కాలపరిమితి మూడు సంవత్సరాలు, ఇప్పటికీ మూడు సంవత్సరాలు పూర్తయింది. కార్మికులకు ప్రభుత్వం ద్వారా 11 నెలలు రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. గద్వాల నియోజకవర్గంలో మొత్తం 3200 మంది చేనేత కార్మికులు లబ్ధిదారులుకాగా రూ.4 కోట్ల 75 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చేనేత కార్మికుల సమక్షంలో ఆయా బ్యాంకుల మేనేజర్లకు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, రైతుల మాదిరిగా రైతు బీమా పథకం ప్రవేశపెట్టిందో, చేనేత కార్మికుల కొరకు చేనేత భీమా పథకం ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో చేనేత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, రిజ్వాన్, గద్వాల చేనేత మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కల శ్రీనివాసులు, గద్వాల తాలూకా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కల శాంతారాంచేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి, చేనేత ఎడిఓ రాజేశ్వర్ రెడ్డి, మంత్రి సురేష్, మహంకాళి కరుణాకర్, %ూ%.సురేష్ , గద్వాల లో ఉన్న ఆయా బ్యాంక్ మేనేజర్లు ,చేనేత కార్మిక నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రోజురోజుకు పెరుగుతున్న వరద ఉధృతి

### - ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 3,20,000 క్యూసెక్కుల వరద నీరు - 45 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు రోజురోజుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది వారం రోజులుగా మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 25 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 3,20,000 క్యూసెక్కుల నీరు వస్తుందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 45 గేట్లు తెరిచి 3,01,320క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 19,485 క్యూసెక్కుల నీటిని, ఆవిరి రూపంలో 45 కుడి కాలువ ద్వారా 195 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 290, ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7,663 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 3,21,335 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# అభివృద్ధి ముసుగులో విధ్వంసం సృష్టించిన గత పాలకులు

- వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పూలుజల్లి సంబరాలు చేసుకునే సంస్కృతి నాది కాదు
- అవినీతి డబ్బు కోసమే ముందస్తు ఆలోచన లేకుండా మర్రికుంట , నేరేడు చెరువుల పనులు
- కాంగ్రెస్ కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో విధిగా పాల్గొనాలి - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అభివృద్ధి ముసుగులో గత పాలకులు చెరువులు, కుంటలను విధ్వంసం చేసి అందిన కాడికి దోచుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వనపర్తి నియోజకవర్గంలోని చెరువులు కుంటలు అలుగు పారాయని , అక్కడక్కడ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజల కష్ట సుఖాలను మరిచి మాజీ ప్రజాప్రతినిధి ఒకరు వర్షం నీటికి పూలుజల్లి సంబరాలు చేసుకుంటున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సోమవారం వనపర్తి పట్టణానికి సమీపంలో గల మర్రికుంట చెరువు, నేరేడు చెరువులను స్థానిక నాయకులు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు అవగామన లేకుండా కేవలం డబ్బు కోసమే మర్రికుంట చెరువు, నేరేడు చెరువులను తవ్వారని, దీంతో గత పాలకుల అవగాహన లేని కారణంగా నేడు చెరువుల్లోని నీరు పట్టణంలోని పలు కాలనీలలోకి వచ్చి ఇండ్లల్లోకి చేరుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వర చర్యలు చేపట్టాలని ఆయా వార్డుల ప్రజలు ఎమ్మెల్యేను కోరడంతో తక్షణమే అక్కడికి వెళ్లిన ఆయన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, మర్రికుంట గ్రామస్తులు , కౌన్సిలర్లు, ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో భారీ వర్షాల తాకిడికి ఇండ్లు కూలిపోయిన బాధితుల కుటుంబాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరచింత పట్టణంలో ఎస్సీ కాలనీలో ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలను వాకిటి శ్రీహరి పరామర్శించారు. అలాగే ఒకటవ వార్డులో కాశీం, అబ్బాస్ మియా, నిస్సార్, రాజా ల ఇండ్లు వర్షాల తాకిడికి పడిపోవడంతో ఆ బాధితుల ఇండ్ల పరిశీలన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేశారు. అమరచింత పట్టణంలో ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆటో చాంద్ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను వాకిటి శ్రీహరి పరామర్శించారు. పట్టణంలో రామ్ నగర్ కు చెందిన బోయ చిరంజీవి సోమవారం మృతి చెందారు. ఆ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వాకిటి శ్రీహరి బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు వితరణ



**లింగాల,మేజర్ న్యూస్:** పుట్టినరోజు వేడుకలను ఆర్భాటంగా జరుపుకోకుండా సామాజిక సేవా దృక్పథంతో నిరుపేదలకు నిత్యవసర సరుకులను వితరణ చేసి పేదలకు గొప్ప మనసు చాటుకున్నారు అంబటి పల్లి గ్రామానికి చెందిన బింగి నాగరాజు. వివరాలలోకి వెళితే సోమవారం తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోకుండా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉండడానికి ఇల్లు కూడా లేని నలుగురు నిరుపేదలను గుర్తించి వారికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొలకల బంగారయ్య, షేక్ మన్నాన్, తొల్ల స్వామి ,శాలి బాబా, ఎండి మన్సూర్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, ఏదుల విష్ణు గౌడ్, దాసరి శంకర్, దేశెట్టి జనార్ధన్, వాడల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి కుంటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి : మాతర్ల సంఘం వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండలోని ఎల్లారెడ్డి కుంటను ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఏనుగొండ దళిత యువకులు, మేతర్ల సంఘం సభ్యులు అనుపటి రామస్వామి, మల్లెపోగు శ్రీనివాసులు, కిరణ్ కుమార్ వెంకటయ్య సోమవారం సర్వే చేసేందుకు వచ్చిన రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎల్లారెడ్డి కుంట ఉండేదని, స్థానిక నాయకుడు కోరిమణి వెంకటయ్య, కోరేమోని విశ్వం కబ్జా చేసుకోవాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డి కుంటాను మట్టితో పూర్తిగా పూడ్చివేశారని తెలిపారు. ఎల్లారెడ్డి కుంట కట్టను, తూమును చెడగొట్టారని, ప్లాట్లుగా మార్చాలని చూస్తున్నారని వివరించారు. ఎల్లారెడ్డి కుంట ఆక్రమణ విషయాన్ని కలెక్టర్, ఆర్డీవో, ఇరిగేషన్, మున్సిపల్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కుంటను, కుంట కట్టని తొలగించడం వల్ల సాగర్ కాలనీ పోచమ్మ కాలనీ, రామకృష్ణ కాలనీ ఇండ్లలోకి వరద, మురుగు నీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేలా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు

## స్వేరోస్ జిల్లా అధ్యక్షులుగా ఇబ్రహీంబాద్ లక్ష్మణ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్వేరోస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులుగా ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. సోమవరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ఎస్సి కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో స్వేరోస్ చీఫ్ కన్వీనర్ దుర్గన్న మరియు స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్యలు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికకైనా లక్ష్మణ్ మాట్లాడుతూ స్వేరో సిద్ధాంతాన్ని గ్రామ గ్రామానికి విస్తరించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అక్షరం ఆరోగ్యం ఆర్థికం అనే ప్రాథమిక అంశాలకై స్వేరో సిద్ధాంతం కృషిచేస్తారన్నారు. మహనీయులు చూపినా మార్గంలో నడుస్తూ,జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడతానన్నారు. అన్ని వర్గాలకు విద్యా, వైద్యం, అన్ని రంగాల్లో అందరికీ సమాన అవకాశాలు లభించిన నాడే సమసమాజ స్థాపన జరుగుతుంది. కావునా ఈ విషయాలపట్ల అవగాహన కలిగిస్తూ సామాజిక చైతన్యమే ప్రధానంగా స్వేరో పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా తన పై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మరియు రాష్ట్ర కమిటీకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు సీనియర్ స్వేరోలు పాల్గొన్నారు.

## వ్యాపార సంఘం సభ్యునికి ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడియాల గ్రామానికి చెందిన రాఘవేందర్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న వ్యాపార సంఘం సభ్యులు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం 44 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రాఘవేందర్ కు అందజేశారు. తక్షణ ఆర్థిక సహాయం పై కుటుంబ సభ్యులు గ్రామస్తులు వ్యాపార సంఘం వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ సభ్యులు జహంగీర్ రాజేశ్వర్ శ్రీను అశోక్ జహీర్ బాల నారాయణ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## బీచుపల్లిలో అమావాస్య పూజలు

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లి ఆంజనేయ స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల్లో సోమ వారం అమావాస్య మరియు శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో చుట్టుపక్కల ప్రాంతా ప్రజలు తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు ఆలయ కమిటీ వారు భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తులను ఎవరిని నది వైపు వెళ్లకుండా ఇటిక్యాల పోలీస్ వారు పర్యవేక్షిస్తున్నారు

# నిర్వాసితుల ఇండ్లపై విరిగిపడ్డ కొండచరియలు

### - భయంతో రాత్రి వేళల్లో జాగారం చేస్తున్న ఆర్అండ్ఆర్ కాలనీవాసులు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు అడ్డం దిడ్డంగా తొవ్వేసిన గుట్ట కొండచరియలు నిర్వాసితుల ఇండ్లపై విరిగిపడి మట్టి దిబ్బలు ఇంట్లోకి దూసుకొచ్చి తృటిలో ప్రాణాపాయం తప్పిందని బాధితులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తెలిపిన వివరాల మేరకు పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వట్టెం రిజర్వాయర్ నిర్మాణం కోసం భూమ లతో పాటు ఇండ్ల కోల్పోయిన నిర్వాసితులకు పునరావసం కోసం పక్కనే ఉన్న గుట్టను తోడేశారు. అనేకాన్పల్లి, అనేకాన్పల్లి తాండ, కారుకొండ తాండ, జీగుట్ట తాండకు చెందిన 466 మంది నిర్వాసితులకు 250 చదరపు గజాల చొప్పున ప్లాట్లు కేటాయించారు. జీగుట్ట తాండ, కారుకొండ తాం డల నిర్వాసితులు భారీ వర్షాల వస్తే కొండ చరియలు విరిగిపడుతాయని అప్పట్లోనే దయాందోళన వ్యక్తం చేసి తమ కేటాయించిన ప్లాట్లను వదిలేసి బిజినేపల్లి గ్రామం సమీపంలో పరిహారం నగదుతో ప్లాట్లు కొనుగోలు చేసుకొని ఇండ్లు కట్టుకొని వెళ్ళిపోయారు. అనేకాన్పల్లి తాండ, అనేకాన్పల్లి గ్రామానికి చెందిన నిర్వాసితులు మాత్రం పరిస్థితి లేక ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానలకు సోమవారం తెలవారు జామున కొండ చరియలు విరిగి పక్కనే ఉన్న గవిళ్ల వెంకటయ్య ఇంట్లోకి దూసుకెళ్ళాయి. చిన్నపిల్లలతో నిద్రిస్తున్న బాధితులు పెద్ద శబ్దానికి లేచి చూడగా ఇంట్లోకి మట్టి దిబ్బలు పడడంతో భయంతో బయటకు పరుగులు తీసినట్లు వాపోయారు. పక్కనే ఉన్న మరో బాదితుడి ఇంటిపై మట్టి గడ్డలు పడి బురదమయంగా మారింది. గుట్లకు వ రోవైపు ఉన్న మాజీ సర్పంచ్ ముదావత్ రమణి రాము నాయక్ ఇంటి పక్కన కొండచరియలు విరిగి రోడ్డుపై పడ్డాయి. అక్రమంగా మట్టిని తోడేసిన పాలమూర్ రంగారెడ్డి రిజర్వాయర్ పనులు చేస్తున్న గుత్తేదారులు గుట్ట చుట్టు రక్షణగా ప్రహారి నిర్మించి నిర్వాసితుల ప్రాణాలకు రక్షణ కల్పిం చాలని డిమాండ్ చేశారు లేదంటే అరకొరగా తోవ్వేసిన గుట్టను పూర్తిగా తొలగించి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చేయాలని కోరారు.

## రాష్ట్రంలో సామగ్ర కులగణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ, ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యని తెలంగాణకు తీసుకొచ్చి కామారెడి బహిరంగ సభలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి డిక్లరేషన్ చేశారు, కానీ నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ కుల గణన చేస్తామని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేశారు, 150 కోట్ల బడ్జెట్ రిలీజ్ చేశారు కానీ కులగణన ను మాత్రం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన కాలయాపన చేస్తున్నది, కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా 42% రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తున్నాం, అధికార పార్టీ మాత్రం నిమ్మకు నీరుతున్నట్టు చాపకింద నీరుల రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఒకవైపు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కలెక్టర్లతో కాన్ఫరెన్స్ మాట్లాడుతూ ఎన్నికలకు సన్న హాలు చేస్తూ ఎన్నికల ఏర్పాట్లులో ఉంటుంటే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వ మంత్రులు మేం కులగనన చేస్తామని చెప్పి ఒక వైపున స్టేట్మెంట్లు ఇస్తా ఉన్నారు, కానీ ఇది మంత్రులను నమ్మేటటువంటి పరిస్థితి లేనందున రాష్ట్రవ్యాప్తంగా కులగనను చేపట్టాలని కలెక్టరేట్లను ముట్టడించడం జరిగింది, కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను లెక్కించి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కులాలను లెక్కించి ఎవరి కులం ఎంత ఉన్నదో వారికి అంత వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌడుగు మహేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్ర వంశీ, బీసీ యువజన సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు గౌడుగు బాల్ చందర్ ముదిరాజ్, బిసి విద్యార్థి యువజన సంఘాల నాయకులు దోమ వెంకటయ్య, గంగయ్య, ప్రవీణ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే చేయాలి

### - ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్మై



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి రోజు ఆశా కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే చేసి ఫీవర్ ఉన్నవారికి బస్తీ దవాకానికి పంపాలని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్మై తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా, రాంనగర్‌లోని బస్తీ దవాఖాన, అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించి, పలు రికార్డులను తనకీ చేశారు. బస్తీ దవాఖానకు వచ్చే 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఓపి రికార్డులో బీపీ, షుగర్, పారామీటర్స్ ను నమోదు చేసి బీపీ షుగర్ ఉన్నవారికి, పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేసి ఆన్లైన్ చేయాలని తెలిపారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా, ఫీవర్ సర్వే జరుగుతున్న కారణంగా, ఫీవర్ కేసులకు ట్రీట్మెంట్ ఇవ్వాలని తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్ రాంనగర్ సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, హెల్త్ ప్రోగ్రాంలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాధిక, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సిఓ హనుమంతు, ఏఎన్ఎంలు మార్తమ్మ, సువర్ణ, వివిధ వార్డుల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల ప్రతిష్టపనకు ముందడుగు వేయాలి : కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మట్టి గణేష్ విగ్రహాలను ఉపయోగించి, ప్రకృతిని కాపాడటంలో ప్రజలందరూ తమ వంతు భాద్యతగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ) గణేష్ విగ్రహాలలో అధికంగా రసాయనాలు ఉండడం వల్ల, ఇవి పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తాయని అన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని అన్నారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే పీవోపీ గణేష్ విగ్రహాలకంటే మన రాష్ట్రములో తయారు చేయబడే మట్టి గణపతులు పర్యావరణానికి మంచిదని, వాటి వల్ల చెరువులు, సరస్సులు కాలుష్యం కాకుండా ఉంటాయని తెలిపారు. వినాయక చవితిని పర్యావరణ హిత పండుగగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ ఏడాది తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి 8 అంగుళాల మట్టి గణపతి విగ్రహాలను అందిచి,పర్యావణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శనలు ఆటోట్రాలీల ద్వారా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు, కళా జాత పోషకుల నిర్వహణ మరియు పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు, చేతివృత్తుల వారికి మట్టి విగ్రహాలు తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎ.ఓ వీర భద్రప్ప, సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, కాలుష్య నియంత్రణ మండలి మీడియా కో-ఆర్డినేటర్ సోమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని రాయపురం గ్రామానికి చెందిన ఐశ్వర్యకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.2.50 లక్షల ఎల్‌ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ నాగన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు సినీహీరో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నవాబుపేట్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ శరభలింగం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మంత నరేష్, సురేష్,నరేష్,సంజీవ్,శివ,సుధాకర్, రమేష్, మల్లేష్, గణేష్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్,సుధాకర్,గట్టప్పగారి వెంకటేష్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఆచా ర్య పూర్ సమీపంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో సోమ వారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ పూజారులు టి. రాము శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామివారికి అభిషేకం చేసి పూలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగిందన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు విజయ్ శర్మ, రాజు శర్మ, భరత్ శర్మ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందించిన యువకుడు భీమ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి గ్రామానికి చెందిన ఆలీ సాబ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య కారణాల వల్ల కడు పేదరికంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఆ గ్రామ యువకుడు భీమ్ సోమవారం ఉదయం ఆయనను పరామర్శించి పప్పు, నూనెలు, కూరగాయల తో పాటునెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాట్టుకున్నాడు. స్థానికులు, గ్రామ పెద్దలు యువకుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మోహన్, మైబు, రమేష్, కిష్టు పాల్గొన్నారు.

## బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులో ఉన్న గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు భక్తులు పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొని పూజలు చేశారుపల్లకి సేవ భజన కార్యక్రమాలు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

# చిన్నోనిపల్లి బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి

### - మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిన్నోనిపల్లి గ్రామంలోకి రిజర్వాయర్ నుండి గ్రామంలోకి వరదనీరు చేరుకుంటుందని దీంతో గ్రామస్థులు బిక్కుబిక్కుమని నివాసాలు ఉంటున్నాట్లు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత గ్రామస్థులతో కలిసి సందర్శించారు. దీంతో గ్రామస్థులు తమ సమస్యలను సరితమ్మకు తెలుపుతూ సీప్టింగ్ చార్జీలు ఇవ్వలేదని, ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో విద్యుత్, తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించ కుండా గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని చిన్నోనిపల్లి గ్రామస్థులు కన్నీరు కారుస్తూ ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం అక్కడికక్కడే బాధితుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారి ఈఈ రహీంవుద్దీన్ లతో చరవాణి ద్వారా మాట్లాడుతూ చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పూర్తి చేసిప్రజలకు నష్టం జరుగక ముందే, ఆర్అండ్ఆర్ సెంటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి, వారికి పెండింగ్‌లో ఉన్న బిల్లు లను అందించాలన్నారు. గతంలో 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని, ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. చిన్నోనిపల్లి గ్రామస్థులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామాల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా టి.కృష్ణ ముదిరాజ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన టి.కృష్ణ ముదిరాజును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం సోమవారం నియామక పత్రం అందజేశారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో దాసర్ల శ్రీశైల మాట్లాడుతూ గత పాలకులు తెలంగాణ ఉద్యమకాలను విస్మరించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులందరికి తగిన గుర్తింపు ఇస్తామని,250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. సమస్యల పరిష్కారం హక్కుల సాధనకు తెలంగాణ ఉద్యమకారులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో చురుకైన పాత్ర పోషించిన టి కృష్ణ తెలంగాణ ఉద్యమకారుల సంఘంలో పనిచేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ఉద్యమకారులందర్నీ చైతన్యం చేసి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గడ్డమీది గోపాలకృష్ణ, శివన్న, కళాకారుడు బాల్చందర్, బొర్రా సురేష్, నేరేళ్లపల్లి శ్రీనివాస్, దినేష్, నరేందర్, చంద్రశేఖర్, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా నీలకంఠ స్వామి ఊరేగింపు వేడుకలు



**కోస్గి మేజర్ న్యూస్:** శ్రావణమాసపు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కురుహిని శెట్టి( జాంద్ర) సంఘం ఆధ్వర్యంలో 51వ శ్రావణ మాసపు ముగింపు వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. నీలకంఠ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తూ పట్టణ పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఏనుగుండ్ల బసన్న ఇంటి నుండి మున్నూరు వీధి నీలకంఠేశ్వర దేవాలయం వరకు స్వామివారిని ఊరేగిస్తూ స్థానిక నాగుల బావిలో గంగా స్నానానికి పెద్ద ఎత్తున కురుహిని శెట్టి సంఘం సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున భజనలు, కోలాటాలతో పురవీధుల గుండా స్వామివారిని ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమంలో కోలాటం, భజన, అడుగుల భజన, ఒగ్గుడోలు కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను కొనసాగించారు. అదేవిధంగా మంగళవారం ఉట్లు కొట్టె కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాస్తవాలను విశ్లేషిస్తే బెదిరిస్తారా..

### - ఈటెల అనుచరులు బెదిరింపులను మానుకోవాలి - ప్రొఫెసర్ నాగేశ్వరరావుకు పోలీసు రక్షణ కల్పించాలి



**అలంపూర్ మేజర్ న్యూస్ :**వాస్తవాలను విశ్లేషించిన మాజీ ఎమ్మెల్సీ కె నాగేశ్వర్ నుఈటల రాజేందర్ అనుచరులు బెదిరిస్తారా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు విమర్శించారు. ప్రముఖ రాజకీయ సామాజిక విశ్లేషకులు మేధావి ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై మల్కాజ్గిరి ఎంపీ బిజెపి నాయకుడు ఈటల రాజేందర్ అనుచరులు వరుసగా ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తక్షణమే ఆ బెదిరింపు చర్యలు మానుకోవాలని పోలీస్ ఉన్నత అధికారులు నాగేశ్వర్ కు రక్షణ కల్పిస్తూ బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపల్లె దేవదాసు జి రాజు ఒక ప్రకటన విడుదల చేశారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న పరిణామాలను రోజువారీగా విశ్లేషిస్తూ ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వర్ పై మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అనుచరులు ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడటం ఆ ప్రజాస్వామిక చర్య అని అన్నారు ఆయన వ్యాఖ్యానించిన దాంట్లో వాస్తవాలు కాదని భావిస్తే ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ ద్వారా లేదా మరో వీడియో మాట్లాడి తన అభిప్రాయాలు తెలియజేసుకునే హక్కు ఉందన్నారు కానీ హైడ్రా ద్వారా జరుగుతున్న పరిస్థితులను విశదీకరించినందుకు సీఎం రేవంత్ రెడ్డిని సమర్థించాడని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు బిజెపి పార్టీకి హైడ్రా విషయంలో స్పష్టమైన విధానం ఉందా అని ప్రశ్నించారు ఈటెల రాజేందర్ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు బావ ప్రకటన స్వేచ్ఛను సైతం హరించే బిజెపి ఆర్ఎస్ఎస్ నియంత పోకడలు ప్రజాస్వామ్య దేశంలో చెల్లమన్నారు నాగేశ్వర్ పై చౌకబారు విమర్శలు చేసే దానికంటే మీరు భావించే వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని కోరారు మేధావులను రాజకీయ విశ్లేషకులను ఫోన్ల ద్వారా బెదిరించడం బిజెపి రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనమని అన్నారు ఈటెల రాజేందర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బావ ప్రకటన స్వేచ్ఛకు బంధం కలిగించవద్దని వారు పేర్కొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు దరఖాస్తులు ప్రారంభం

### -షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కే. ఉమాపతి

**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న 2024-25 విద్యా సం,, గాను గాను జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల మేనేజ్మెంట్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థిని/విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు దరఖాస్తు చేసుకొనుటకు గాను ఆన్ లైన్ ద్వారా పోస్ట్-మెట్రిక్ ఫ్రెష్ మరియు రెన్యూవల్ దరఖాస్తులను e-pass-website(https://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకుని సంబంధిత కళాశాలలలో సమర్పించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కే. ఉమాపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు తేది 2024/09/01 నుండి 2024/12/31 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## ప్రమాదకర ఇండ్లను యాజమానుల సమ్మతితో కూల్చి వేస్తాం : మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న




**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటి పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో వారికి పునరావాస కేంద్రం గా సంతబజార్ లోని బాలికల ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ దేవన్న మరియు మండల తహశీల్దార్ జ్యోతి తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఇండ్ల వారు ఇందులోకి రావాలని ఇక్కడ మూడు పూటలా భోజనం ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని తెలిపారు అలాగే శిధిలావస్థకు చేరిన ఇండ్లను కూల్చివేయడం జరుగుతుందని, అందులో భాగంగా నిన్న జరిగిన స్పెషల్ డ్రైవ్ లో 38 ఇండ్లను గుర్తించడం జరిగింది. ఇట్టి ఇండ్లలోని వారిని సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రం కు వెళ్ళాలని అవగాహన కల్పించడం జరిగింది. వాటిలో నేడు అత్యంత ప్రమాదకరమైన మూడు ఇండ్లను వాటి యాజమానుల సమ్మతితో మునిసిపల్ జెసిబితో కూల్చివేయడం జరిగిందని ఆయన తెలిపారు. చైర్మన్ వెంట మండల తహశీల్దార్ జ్యోతి అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ శలక్ష్మన్న బి ఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు మునిసిపల్ వార్డు ఆఫీసర్లు సిబ్బంది ఉన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి : డాక్టర్ రాజశేఖర్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి పరిధిలోని చిన్నదగడ గ్రామంలో స్థానిక డాక్టర్ రాజశేఖర్ ఎంఓ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఏఎల్ఓ టీమ్, మరియు స్థానిక సిబ్బందిచే గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి జ్వరా సర్వే మరియు ఆంటీలార్వాల్ సర్వే చేస్తూ డెంగు పాజిటివ్ ఇంటిలో పైరిత్రం స్పేస్ స్ప్రే చేసి, కేసుల ఇంటిని సందర్శించి కాంటాక్ట్ స్లైడ్స్, బ్లడ్ స్యాంపుల్స్ సేకరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు అధికసంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ, ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా డ్రమ్ములు, కుండలు సంపులను శుభ్రంగా కడుకొన్ని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచినీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కేశవులు హెచ్ ఈఓ, జిల్లా ఏఎల్ఓ టీమ్ సభ్యులు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు, ఎల్టి వెంకటేష్, రవికుమార్ అండ్ బ్రీడింగ్ చెక్కర్ రవి, సుజాత, రామేశ్వరి, ఎ ఎన్ఎంలు మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కుటుంబ నిర్ధారణ సర్వే - పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికార



**తెలకపల్లి మేజర్ న్యూస్** తెలకపల్లి పంట రుణమాఫీలో భాగంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నిర్ధారణ సర్వేను సోమవారం మండల పరిధిలోని చిన్న ముద్దనూరు ,ఆలేరు రాకొండ , బొప్పల్లి తదితర గ్రామాలలో కొనసాగుతున్న సర్వేను నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు చిన్న ముద్దనూరు గ్రామంలో కుటుంబ నిర్ధారణ సర్వేను పరిశీలించి ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంటల క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు పలు సూచనలు చేశారు వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటల దిగుబడికి తోడ్పాటును అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మదా, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావ్య గ్రామాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సీలింగ్, భూదానము భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు

- ఉండవెల్లి ఎస్సై కు ఫిర్యాదు చేసిన జయరాజు
- సీలింగ్ భూమిని కొన్న మహేశ్వర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి
- అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారిని ఉద్యోగం నుంచి రిమూవ్ చేయాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలపరిధిలో పుల్లూరు గ్రామ శివారు లో నిరుపేదలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో సీలింగ్ భూములను పంపిణి చేసింది.. ఇదే కోవలో పుల్లూరు గ్రామ శివారులోని అలంపూర్ చౌరస్తా సమీపంలో కూడా సీలింగ్ భూములు ఇవ్వడం జరిగింది.. ఇందులోని కొన్ని భూములు అలంపూర్ వెళ్లే దారిలో వందపడకల ఆసుపత్రి పక్కన శాంతినగర్ వెళ్లేదారికి అనుకుని ఈ భూములు ఉన్నాయి. ఈ భూములను దక్కించుకునేందుకు కొంతమంది అక్రమార్కులు అడ్డదారుల్లో రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. 1970-71 అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 273 ఆ/1లో అలంపూర్ పట్టణానికి చెందిన ఉశేన్ బి %ఒ% షఫియుల్లా అనే నిరుపేద కుటుంబానికి నాలుగు ఎకరాల 33 గుంటల భూమిని కేటాయించింది. ఈ భూమిని సీలింగ్ యక్ట్ ప్రకారం అమ్మడం కొనుగోలు చేయడం చట్టంవిరుద్ధం. కానీ అలంపూర్ చౌరస్తాకు చెందిన మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి అధికారులపై ఒత్తిడి తెచ్చి కుట్రపూరితంగా ఇల్లు లేని వ్యవసాయ భూమిలో శితిలమైన ఇల్లు ఉందని తప్పుడు ఆధారాలు పుట్టించి వాటిని అలంపూర్ సబ్ రిజిస్టర్ అధికారులకు చూపి రూ. 3కోట్ల విలువైన 13.5 సెంట్ల సీలింగ్ భూమిని అనుభవదరుడైన షఫీయుల్లా నుండి పొందాడు. ఇలా కొనుగోలు చేయడం ,అమ్మడం సీలింగ్ యాక్ట్ ప్రకారం నేరం. ఇది ప్రభుత్వ భూమి అని తెలిసిన ఇట్టి తాలూకు ఖాళీ స్థలం పేరుతో షకీలామైన ఇల్లు స్థానంలో పాల్గొన్న బంకు ఫోటో పెట్టి రిజిస్టర్ చేయడం సబ్బు రిజిస్టర్ అధికారి మూబషీర్ కూడా అక్రమార్కులకు వంత పాడినట్లే.. ప్రభుత్వానికి చెందిన భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చూసిన మహేశ్వర్ రెడ్డి పై, సబ్ రిజిస్టర్ మూబషీర్ పై, డాక్యుమెంట్ రైటర్ ,మోహీబ్ ఉల్లా పై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా సీలింగ్ కులమును రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రర్ను ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్




**పాలమూరు మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షులు భరత్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య,పట్టణ నాయకులు వేణు డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ, ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ధర్నా లో సోమవారం నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాల నుంచి హాస్టల్ విద్యార్థులకు పెంచకపోవడం వల్ల విద్యార్థులు నాసిరకమైన భోజనం తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పప్పు ఉప్పు,నూనె, గ్యాస్, కూరగాయల ధరలు పెరుగు తున్న ప్పటికీ పాలకులు విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడం లేదన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు వెంటనే స్పందించి హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు రెండు వేల రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో హాస్టల్లోకి వరద వచ్చి మొత్తం బురదమయం అయినా కనీసం సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ హాస్టల్లో సందర్శించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి హాస్టల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి హాస్టల్ సు శుభ్రం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు మనోహర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులునందు,ఈశ్వర్ ,మణికంఠ, బన్నీ, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**మక్తల్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ముందు అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి.అనంతరం మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ...శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలకు సేవలు అందించాలని రాజకీయ సినీ ప్రస్థానంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్, మోహన్, హనుమంతు, సోఫీ, శ్యామ్, నరేష్ గౌడ్, బాలు, భీమేష్, ఉమాకాంత్ జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉద్యాన కళాశాల విద్యార్థి





**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎన్. నరేష్, కడపలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ టార్గెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో జాతీయస్థాయిలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకం అందుకున్నారు.జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్.నరేష్ను కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం కలిగి చదువులతో సైతం బాగా రాణిస్తారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.నీరజ ప్రభాకర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో క్రీడలకు తగు ప్రాధాన్యం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ డీన్ డాక్టర్ మర్రి రాజశేఖర్, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు , తోటి విద్యార్థులు నరేష్ ను అభినందించారు.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం లబ్ధిదారుల ఎంపిక నమోదు శిబిరాలు

- జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.జయ

**నారాయణపేట మేజర్ న్యూస్:** మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కొరకు ఈనెల 09,10,11 తేదీలలో అలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక మరియు నమోదు శిబిరం జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతునట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.జయ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరం 09 సెప్టెంబర్ న రైతు వేదిక సర్వ మండలంలో, 10 సెప్టెంబర్ న మార్కెట్ యార్డ్ కోస్గి యందు , 11 సెప్టెంబర్ న సిడిపిఓ ఆఫీసు నారాయణపేట (మినీ స్టేడియం ) ఉదయం 10 గంటల నుండి మరియు 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎంపిక నమోదు కోసం శిబిరానికి అర్హులైన దివ్యాంగులు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2), సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రము / రేషన్ కార్డు , ఆధార్ కార్డు లతో తప్పక హాజరు కావాలని గత మూడు సంవత్సరాల లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ది పొందిన దివ్యాంగులు అర్హులు కారని ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడం మాత్రమే జరుగుతుందని గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి, సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు.

## చేపల వలకు ... చిక్కిన కొండచిలువ



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** చేపల వలకు కొండ చిలువ చిక్కిన సంఘటన సోమవారం ఆత్మకూర్ శివారులోని ఓ రైతు వ్యవసాయ బావి వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రాము అనే రైతు తన గొర్రెల ను బావిలో పడకుండా కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా బావి చుట్టూ చేపల వల ఏర్పాటు చేశాడు. అయితే ఊహించని విధంగా చేపల వలలో కొండచిలువ చిక్కుకుంది. ఇది గమనించిన రైతు పోలీస్ హెల్ప్ లైన్ డయల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన కానిస్టేబుళ్లు బాలీశ్వర్ రెడ్డి , బాలరాజు, తిరుపతి రెడ్డి, హెూంగార్డ్ శ్రీహరి లు వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న స్నేక్ క్యాచర్, హెూంగార్డ్ కృష్ణ సాగర్ కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆత్మకూర్ సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్ లతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్న కృష్ణ సాగర్... చేపల వలలో చిక్కుకున్న కొండచిలువను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో కొండచిలువను సురక్షితంగా వదిలిపెట్టారు.

## చెరువు నీటిలో మునిగిన చెరుకు తోట



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరచింత మున్సిపాలిటీ లోని పెద్ద చెరువు నిండి అలుగు పారుతుంది. ఆ చెరువు అలుగు సమీపంలో ఉన్న చెరుకు తోట వరద నీటితో మునిగిపోయి ఉంది. అమరచింత పట్టణానికి చెందిన ఓ రైతు చెరువు అలుగు సమీపంలో చెరుకు తోటను వేసి ఉండడంతో వరద నీటిలో పూర్తిగా మునిగిపోయి ఉన్నది. అమరచింత మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి పంటలు కూడా వరద నీటితో మునిగిపోయి ఉన్నావని రైతులు వాపోయారు.

## గుండెపోటుతో మనిగిల్ల టక్కు రాములు హఠాత్మరణం

### - అంకితభావం కలిగిన కార్యకర్తగా గుర్తింపు
### - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త టక్కు రాములు సాగర్ ఆదివారం రాత్రి కొత్తకోటలో గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం కొత్తకోట గ్రామంలో రాములు అంత్యక్రియలు నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొత్తకోట లో రాములు మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత 25 సంవత్సరాలకు పైగా టీడీపీలో పని చేశారు. ఆ పార్టీలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా , మండల బీసీ సెల్ నాయకుడిగా వివిధ హెూదాల్లో పని చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మేఘారెడ్డి ఎంపీపీ పదవికీ , బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా రాములు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా కొనసాగారు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే రాములు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మనిగిల్ల గ్రామస్తులు పెద్ద ఎత్తున కొత్తకోటకు వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన ఎమ్మార్వో



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీరంగసముద్రం రిజర్వాయర్ కు అధిక నీటి వరద వస్తున్నందున తప్పనిసరి పరిస్థితిలో గేట్లు ఎత్తవలసిన అవసరం ఉన్నది కనుక రిజర్వాయర్ కింద ఉన్న పంట పొలాలు నీటిలో మునిగి కొట్టుకపోతునందున రైతులు నష్టపోతున్నారు. కనుక ఇలాంటి నష్టాన్ని నివారించడానికి గతంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ఏడుగురు సభ్యుల కమిటీ రిపోర్ట్ ఆధారంగా రైతులకు హద్దులు నిర్ణయించి గైడు వాల్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూయించి రైతులకు న్యాయం చేయాలని శ్రీరంగాపురం ఎమ్మార్వో కు వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు శ్రీరాంగాపూర్ మండల ఎక్స్ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తెలుగు విష్ణు, రామచందర్, గోవిందు, మద్దిలేటి,పి. శ్రీనివాసులు రామరాజు, రైతు సంఘం అధ్యక్షులు రాములు, బహుజన రమేష్, సోషల్ మీడియా సోప్పరి రమేష్, సురేష్ ట్రాక్టర్ బీసన్న, విజయ్ శేర్ పల్లి ఈశ్వరన్న, శ్రీను, గోకరి శ్రీరంగాపురం మరియు శేరుపల్లి రైతులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత బృందం ప్రదర్శన



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు సోమవారం ఉదయం దేవరకద్ర పట్టణంలోని మార్కెట్ దగ్గర హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ పల్లె సుద్దుల ద్వారా హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని కలుషితమైన సూది చిరంజీలను వాడరాదని హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోరాదని హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని తప్పనిసరి అయితే కండోమ్ వాడాలని ఒకవేళ తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే కచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చని తెలియజేశారు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి ఉన్నదో లేదో తెలుసుకోవాలని హెచ్ఐవి సోకిన ఎవ్వరు కూడా భయపడరాదని మందుల ద్వారా జీవిత కాలాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెన్నెల కల్చరల్ అకాడమీ ఏకే నర్సింలు, యాదగిరి, చెన్నయ్య,బాలీశ్వరి,రవిశంకర్, శివకుమార్,ఎం.బి.డీ.వో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆశాజ్యోతి, వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేశ్వరి మాత ఉత్సవ పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని వెలసిన మద్దిలేశ్వరి మాత ఉత్సవాల సందర్భంగా సోమవారం పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయ ఆవరణలో ఉన్న పద్మశాలి ఫంక్షన్ హాల్ లో పద్మశాలీలు ఉత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఉత్సవాలను మూడు రోజులపాటు పద్మశాలీల కుల దైవమైన మదిలేశ్వరి మాత ఉత్సవాలను జరుపుకునే సాంప్రదాయం ఉంది. అందులో భాగంగానే మొదటి రోజున పానుకం, ఫలహార లతో ప్రత్యేక పూజలను పద్మశాలి కమిటీ గౌండ్లు, మే టి కాపులు చిలువరి రాములు, కొంగరి రవిలు నిర్వహించారు. పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పూజలలో పాల్గొని బెల్లం పానకం, ఫలహార లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహంకాల విష్ణు, మహంకాళి ప్రభాకర్, కమిటీ సభ్యులు కొంకతిరాజు, మహంకాల సత్యనారాయణ, తిరుమల సత్యానారాయణ, రఘు, పగుడాకుల కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## రామన్ పాడ్ డ్యామును సందర్శించిన మాజీ సర్పంచ్ సత్యం



**మదనాపురం ,మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని రామన్ పాడు డ్యామును అజ్జకోల్ మాజీ సర్పంచ్ సత్యం సందర్శించారు. అకాల వర్షం కారణంగా రామన్ పాడుకు భారీగా నీరు వచ్చి చేరడంతో ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడం వలన అజ్జకొల్లు, దేవరపల్లి, మేడేపల్లి, రైతుల పొలాలు కనీసం 150 నుండి 200 ఎకరాలు నీట మునిగాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సత్యం బాధిత రైతులను, పంట పొలాలను పరిశీలించారు . మునిగిన పంట పొలాల రైతులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు సహాయం అందేలా చేస్తానన్నారు. సందర్శించిన వారిలో నారాయణ,పరశురాం,బ్రహ్మయ్య, యాదయ్య, తేజ వర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలతో , వివిధ పార్టీల రాజకీయ నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగల సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వివిధ కులాల మత పెద్దలు, మసీదులు, దేవాలయాలు, చర్చ్ ల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి రాందాస్ తేజావత్ ,వనపర్తి ఆర్డిఓ పద్మావతి , వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్రావు , జిల్లా పంచాయతీ అధికారి రామ్మూర్తి, జిల్లా ఫిషరీష్ అధికారి లక్ష్మప్ప, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని నాయుడు, జిల్లాలోని వివిధ మతాల కుల పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు, పెద్దలు జిల్లాలోని యువకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విష జ్వరాల నుంచి ప్రజల ఆరోగ్యాలను రక్షించండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలో విష జ్వరాల నుంచి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. వెంటనే పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. జిల్లా ఆసుపత్రి మరియు మండలకేంద్రాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ ,స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల పీఎస్ సెంటర్లో డెంగ్యూ, మలేరియానిర్ధారణ కిట్లను ఏర్పాటు చేసి అక్కడేవైద్యంఅందించాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్, జిల్లా వైద్యఅధికారులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు తనఖీ చేసి తగుచర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా డీఎంహెచ్ఓ ప్రోగ్రామ్ అధికారి కి అందజేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఊపాధ్యక్షులు మహేష్, డివైఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షులు హన్మంతు, బాలక్రిష్ణ, ప్రకాష్,మల్లేష్,సుదర్శన్, గోవింద్,నర్శిములు, తదితరులు పాల్గొన్నారు

## దివంగత గడ్డం సాయిబన్నకు ఘనమైన శ్రద్ధాంజలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నిజమైన నాయకుడు నారాయణపేట దివంగత చైర్మన్ గడ్డం సైబన్నకు భావ పూర్వక శ్రద్ధాంజలి ఘటించిన మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ సోమవారం నివాళ్ళు అందించారు. నారాయ ణపేట నాయకత్వ లక్షణాలను కలిగి పట్టణంలోని ప్రతి పార్టీ నాయకులు అలవర్చుకోని ఆచరించి ప్రజానాయకుడిగా ఎదగాలన్నదే ఆయన ఆశయమని అదే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అవుతుంది అని కొనియాడారు. చనిపోయి చాలా సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ ప్రజల మనసుల్లో మెదులుతూనే ఉన్నాడు. అన్న అంటే చాలు నేనున్నా అంటూ వారి సమస్యను సావధానంగా విని పరిష్కారం వరకు నిరంతరం ప్రయత్నించిన నాయకుడు స్వర్గీయ గడ్డం సాయబన్న అని గుర్తు చేశారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కీర్తిశేషులు గడ్డంసాయిబన్న 22వ



వర్ధంతి సందర్భంగా సోమవారం సమాధి దగ్గర శ్రద్ధాంజలి నివాళులర్పించి నారు. కార్యక్రమంలో బహర్ పేటకు చెందిన అప్పిరెడ్డిపల్లి రాము, శ్రీనివాస్ రెడ్డి వివిధ నాయకులు ముదిరాజ్ సంఘం పెద్దలు కలిసి నివాళులర్పించారు

## భారీ వర్షానికి కూలిన ఇల్లు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో గత రెండు మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున మనోహర్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి కి చెందిన మట్టి మిద్దె ఇల్లు వాసాలు జారడంతో కూలింది. ఇల్లు కూలడంతో ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా కుటుంబ సభ్యులను వేరే ఇంట్లోకి తరలించడం జరిగింది. సోమవారం మాజీ సర్పంచ్ సిద్దయ్య తిక్కన్న గ్రామంలో మట్టి మిద్దె ఇళ్లను అన్ని సందర్శించి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేసి వేరే ప్రాంతంలో ఉండమని సూచించారు. మాజీ సర్పంచ్ సిద్దయ్య తిక్కన్న వెంట మాజీ ఎంపిటిసి ఇంద్ర లక్ష్మారెడ్డి, శ్రీశైలం , నరేష్ ,తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం జూరాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రైచూర్ ప్రకాశ్ లింగం (55) సోమ వారం మృతిచెందాడు. మండల పరిధిలోని తిప్పడం పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రకాశం లింగం కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రకాష్ లింగం భౌతికకాయం ను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, పలువురు ఉపాధ్యాయులు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలతో కూలిపోయిన ఇండ్లకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో భారీ వర్షాలతో పాత ఇండ్లు కూలిపోయాయని పేద ప్రజలు నిరాశ్రయులుగా మారారని వారికి నష్టపరిహారం చెల్లించి వెంటనే కొత్త ఇండ్లను మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎటువంటి ఇండ్లను మంజూరు చేయకపోవ డంతో పాత ఇండ్లలోనే పేద ప్రజలు జీవిస్తూ ఉన్నారని అవి ఎప్పుడో పూర్వం కట్టిన ఇండ్లు కాబట్టి శిథిలావస్థకు చేరాయని సగం గోడలు కూలిన ఇండ్లలో కూడా జీవిస్తున్నారని అన్నారు కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు వారికి వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లికార్జున్ రాహుల్ కురుమయ్య మద్దిలేటి బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

## లక్ష బిల్వార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో చివరి శ్రావణ సోమవారం సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి బిల్వ పత్రులతో అభిషేకం చేశారు. అనంతరం అర్చక దంపతులు తిప్పయ్యస్వామి నీలమ్మ శివునికి లక్ష బిల్వార్చన విశిష్టతను వివరించారు. ఆ తర్వాత మహ మంగళహరతి చేపట్టిన తర్వాత తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కట్టా సురేష్ గుప్తా, గణేశ్ కుమార్, ఆనంద్ గౌడ్, బోయ రవి కుమార్, వాకిటి నాగరాజ్, కున్ని నాగేందర్, శ్రీనివాస్, కావలి రాజేందర్, నూరుద్దీన్, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు ఇవ్వాలని రాస్తారోకో



**అమరచింత, మేజర్‌న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో గత రెండు నెలలుగా ఆసరా పింఛన్లు పెండింగ్లో ఉన్నావని, ఆ పింఛన్లను తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో సోమవారం అమరచింత యూనియన్ బ్యాంకు ముందుర ఉన్న ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎన్. రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు శ్యాంసుందర్ లు మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఆసరా పింఛన్లు పెండింగ్లో ఉన్నావని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత, బీడీ కార్మికులు ఆసరా పెన్షన్ ల కై పట్టణంలోని బ్యాంకు చుట్టూ తిరుగుతూ విసిగి వేసారి పోతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం లబ్ధిదారులకు ఇంటింటికి తిరిగి ఆసరా పింఛన్లను చెల్లిస్తున్నారని తెలిపారు. అలాగే తెలంగాణలో కూడా లబ్ధిదారులకు సక్రమంగా చెల్లించేటట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చన్న, నవీన్, ఆసరా పింఛన్ దారులు గంగమ్మ, బుడ్డమ్మ, గోపాల్, సత్తన్న, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు చెరువు దగ్గర కోలాహలం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సోమవారం ఉదయం మండల పరిధిలోని కొల్లూరు చెరువు నిండి అలుగు పారడంతో గ్రామ పెద్దలు చెరువు అలుగు వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు జరిపి ఆనందోత్సవాలలో మునిగిపోయారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రఘు గుప్తా, మాజీ ఎంపిటిసి తులసిరామ్ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్ ఖాజా మైనుద్దీన్, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ వాసు యాదవ్, కుమ్మరి రవి,వెంకటేష్ నాయక్, పోశయ్య గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ లక్ష్యసాధనకు కృషి చేయాలి : సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్ :** పోషక అభియాన్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిపిఓ దమయంతి అన్నారు. సోమవారం లింగాల మండలం అంబటిపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమా సన్నహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బల్మూర్ క్లస్టర్ సిడిపిఓ దామయంతి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో నిర్వహించే పోషణ మాసం చేపట్టాల్సిన విధివిధానాల గురించి వివరించారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ అనిల్ కుమార్, సూపర్వైజర్ విజయలక్ష్మి, గిరిజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ లక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలి

### - జక్లేర్ జాతీయ రహదారిపై ఆశ వర్కర్ల రాస్తారోకో



**మక్తల్ మేజర్ న్యూస్ :** పనిభారంతో మృతి చెందినలక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ మండల పరిధిలోని జక్లేర్ జాతీయ రహదారిపై ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఆగస్టు 21న రోజువారీ డ్యూటీ నిర్వహించి రాత్రి 11:30 గంటల వరకు రికార్డ్స్ రాసే పనిలో ఉండి కళ్ళు తిరిగి పడిపోగా ఆశ వర్కర్ లక్ష్మి ని కుటుంబ సభ్యులు హాస్పిటల్కు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ ఈనెల ఒకటిన రోజు మరణించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోవింద్ రాజ్ తెలిపారు. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు కర్ని పి.హెచ్.సి కమిటీ అధ్యక్షురాలు గోవిందమ్మ, ఇందిరమ్మ, యశోద, అమీనా బేగం, అనిత, నాగమ్మ, సుజాత, లక్ష్మి, అనురాధ, వెంకటమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు

## విరుచుకుపడిన కొండ చరియలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట కొండ చరియలు పీర్ల గుట్టపై ఉన్న డబల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే రోడ్డుపైన విరిగిపడ్డాయి. ఇది గమనించిన బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ మున్సిపల్ అధికారులకు తెలపడంతో వారు జెసిబి సహాయంతో రోడ్డు పైన ఉన్న రాళ్లు మట్టిని తొలగించారు. వజ్రాల రమేష్ మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుట్టపై ఉన్న మన్ను కరిగి రాళ్లు రోడ్లపైకి దొర్లి వచ్చి రోడ్డుపై పడి బాటసారులకు ఇబ్బందికరంగా మారిందని, తక్షణమే నేను మున్సిపల్ అధికారులకు తెలవడంతో వారు వచ్చి సహాయక చర్యలు చేపట్టడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగావైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

*– పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి*

*– ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి*

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన లీడర్ అని, 1460 కిలోమీటర్ల పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని ఎక్కువ స్థానాల్లో గెలిపించుకోవడం జరిగిందని, ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్ పైన సంతకం చేయడం జరిగిందని, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ ,108 ,రెండు రూపాయలకే కిలో బియ్యం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో దేవుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యం సాగర్, విభూతి నారాయణ ,నక్క రాములు, సుమిత్ర యాదగిరి, జయసుధ మధు గౌడ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, మాజీ ఎంపిటిసి దామోదర్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గంధం రాజశేఖర్, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, తిరుపతయ్య ,మహేష్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, ప్రకాష్, శివ, శ్రీధర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.











**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ నాయకులు వెంకటయ్య చంద్రశేఖర్ శాంతయ్య ఎండి బాలపిరు యాదగిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బాలయ్య రవి నాయక్ కొంకల వెంకటేష్, శ్రీశైలం పర్వతాలు తదితరులున్నారు

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఎర్రవల్లి మండల కేంద్రంలో సోమవారం దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతినీ ఎర్రవల్లి మండల మరియు గ్రామ పంచాయతీ పరిధి ప్రజలు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ మాజీ సర్పంచ్ జోగుల రవి రుక్మానందరెడ్డి, మద్దిలేటి, పెద్దలక్ష్మన్న, రాజ్ కుమార్, ఆదాము, ఉమాపతి నాయుడు, ప్రభుదాస్, నారాయణ, యువరాజు, రవి, రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, రేష్మ, రమాకాంత్ రెడ్డి, శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్‌లు హాజరై వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ వికలాంగుల, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, అన్ని వార్డుల అధ్యక్షులు, ఐఎన్‌టియుసి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలోని డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి చెరగని చిరునవ్వు, నిలువెత్తు రూపం, సంక్షేమ ప్రదాత, ప్రజానేత ,రైతు బాంధవుడు, దళిత గిరిజన సంక్షేమ నేత, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ నిరంజన్ తిరుమలయ్య శ్రీశైలం సురేష్ గౌడ్ అబ్ వెంకటేష్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, ప్రజలు, రైతులు, పాల్గొనడం జరిగిందిలి

**లింగాల :** దివాంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాయవరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మల్లయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవకు అంకిత భావంతో పని చేయాలని కోరారు.











**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలకేంద్రం లో మహానేత వైస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, మణి వర్ధన్ రెడ్డి, వడ్డే బాలస్వామి, కోటేష్, ఎండి హస్సన్,వడ్డే రాజు, వడ్డే కురుమన్న, ప్రచార కార్యదర్శి మన్యంకొండ,వడ్డే భాను, రవీందర్ రెడ్డి, శంకర్ యాదవ్ దంతనూరు వెంకటన్న, రత్నారెడ్డి, శంకరంపేట కృష్ణయ్య, అగ్రహారం వెంకటేష్, రామన్ పాడు శ్రీధర్ రెడ్డి, కురుమన్న, పాషా, తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వైయస్సార్ 15వ వర్ధంతిని సోమవారం అభిమానులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్ 40 వేల విలువగల ఫర్నిచర్ బెంచీలు మైక్ సెట్‌లను గ్రామ ప్రాథమిక పాఠశాలకు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ ఇన్చార్జ్ ఎంఈఓ శంకర్ నాయక్ జిహెచ్ఎం మురళీమోహన్ హెచ్ఎం ఫిరోజ్ ఉపాధ్యాయులు భాస్కర్ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు చిన్నయ్య రాజేందర్ సాయి రమేష్ నాగభూషణం గ్రామస్తులు తిరుపతి రెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత వైఎస్*

*ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి*

మక్తల్ మేజర్ న్యూస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. వైఎస్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాలను ఏకం చేశారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 104, 108, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరుగని కృషి చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అమరచింత మండలం తుక్యానాయక్ తండాకు చెందిన సవరమ్మకు 28,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నేతలు కట్టా సురేష్ గుప్తా, మఖ్తల్ మాగనూరు మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, ఆనంద్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కున్ని నాగేందర్, శ్రీనివాస్, కావలి రాజేందర్, నూరుద్దీన్, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహశీల్దార్



**కృష్ణ మేజర్‌న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ నారాయణపూర్ జలాశయం నుంచి 1లక్ష పై చిలుకు క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణ నదికి వదలడంతో సోమవారం ఉదయం మండల కేంద్రంలోని పుష్కరఘాట్ దగ్గర నది ఉధృతి మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఎగువ నుంచి నీరు అధిక మొత్తంలో నీటిని విడుదల చేయటంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, పశువులను అటు నది వైపు తీసుకువెళ్లవదని ఇంటి పరిసరాలో కట్టెసుకోవాలని హెచ్చరించారు. యువకులు సెల్ఫీలు విడియోలు అంటూ నది వైపు వెళ్ళకుడదని సూచించారు. ప్రస్తుతం నది ప్రవాహం నిలకడగా ఉన్నట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. తహశీల్దార్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఊర చెరువును సందర్శించిన మాజీ సర్పంచ్



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్నరాం పూర్ గ్రామపంచాయతీ లోని ఊర చెరువు సమీపం లో ఉన్న కుంటలను గ్రామస్తులతో కలిసి సర్పంచ్ రాములు సందర్శించి పరిశీలించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ధైర్యంగా ఉండండి ఎలాంటి అపాయము లేదని తెలిపారు. అదేవిధంగా వర్షాలు ఎక్కువగా ఉన్నందు వలన ప్రజలు అనవసరంగా బయటికి రాకూడదని తెలియజేశారు. గ్రామంలో చెరువులు, కుంటలు పుష్కలంగా నిండడంతో వరి పంటలు బాగా పండుతాయి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రయ్య, కావాలి కృష్ణయ్య, కొండ తిరుమలయ్య, మాల కాడి చెన్నయ్య, గంజీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని తెలిపినారు. ఎలాంటి అనుమతి లేకుండా చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల ( సెప్టెంబర్ 1వ తేది నుండి 30వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసుల కు అన్నివర్గాల ప్రజలు సహకారం అందించాలని ఆయన సూచించారు.

## కంప్యూటర్ దుకాణంలో చోరీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సమీపంలోని శ్రీ సాయి కంప్యూటర్స్ దుకాణంలో చోరీ జరిగింది. ఇందుకు సబంధించి బాధితుడి కథనం మేరకు.. సోమవారం ఉదయం షాప్ తెరిచేందుకు రాగా.. షెట్టర్ తాళం తీసి ఉన్న విషయాన్ని గుర్తించానన్నారు. రూ.30 వేలు అపహరణకు గురైనట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని మరో రెండు మొబైల్ దుకాణాల్లో చోరీకి యత్నించినట్లు తెలిపారు. ఎలాంటి నగదు పోలేదని దుకాణ యజమానులు తెలిపారు.

## నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్‌న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి భారిగా వరద దిగువ కృష్ణ నదికి విడుదల కావటంతో సోమవారం మండలంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పర్యటించారు. గుడేబల్లూర్ గ్రామంలో నది పరివాహక ప్రాంతాలైన మారుతి నగర్,వాసునగర్ పుష్కర ఘాట్ దగ్గర వరద ప్రవాహాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వరద ప్రవాహం పెరగటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తీర ప్రాంతాల ప్రజలు ఎవరు నది వైపు వెళ్ళవద్దని హెచ్చరించారు. నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాజప్ప గౌడ, ఆనంద్ గౌడ్, కృష్ణ మూర్తి,రాకేష్, నారాయణ,గజ్జి ఆంజనేయులు,విజయ్ గౌడ్, రైతులు ఉన్నారు.

## వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పర్యటించారు. చిన్న చింత కుంట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి వర్షానికి దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఉంద్యాల గ్రామంలో చెరువు అలుగు పారి గ్రామంలోని దళిత కాలనీలోకి నీరు వెళ్లడంతో అలుగు నీరు వెళ్లే కాల్వను అధికారులతో కలిసి పరిశీలించి వరదలకు మరోసారి కాలనీలోకి నీరు వెళ్లకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రపోజల్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దమగ్నాపూర్ టు సీతారాం పేట్ గ్రామానికి వెళ్లేదారిలో కుంట తెగడం, నెల్లికొండి కి వెళ్లే దారి వరద కారణంగా సీతారాంపేట గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో అధికారులతో కలిసి అక్కడికి చేరుకుని గ్రామస్తులకు త్రాగునీరు ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా గణపతి విగ్రహాలు పెట్టాలి : ఎస్పీ జానకి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ట్రాఫిక్కు అంతరాయం లేకుండా గణపతి విగ్రహాలు ప్రతిష్టింప చేసుకోవాలని ఎస్పీ జానకి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని మతస్తుల వారిని దృష్టిలో పెట్టుకొని పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే ప్రతి విగ్రహం అందుకు సంబంధించిన నిర్వహణ కమిటీ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, డి.ఎస్.పి పర్మిషన్ తీసుకోవాల్సిన ఉంటుందన్నారు. గతంలో 2500 విగ్రహాలు ఏర్పాటు చేశారని ఈసారి మరిన్ని విగ్రహాలు పెరిగే అవకాశం ఉన్నందున తెలంగాణ పోలీస్ వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయొద్దని సూచించారు. గణపతి మంట పాల దగ్గర ఉండే వాలంటీర్, కమిటీ వివరాలు సైతం ఇవ్వడం వల్ల పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడానికి సులభం అవుతుందన్నారు. గణపతి మంటపాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంటపం విగ్రహాల ముందున్న దీపాల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని వాలంటీర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలతో పాటు ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డీజే బాక్స్ లకు పర్మిషన్ లేదని, రాత్రి 10 గంటలకు సౌండ్ సిస్టం బంద్ చేసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్య సమస్యలు ఉన్న వారిని దృష్టిలో ఉంచుకుని సహకరించాలన్నారు. అదనపు ఎస్పి రాములు డి.ఎస్.పి పోలీస్ శాఖ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాకులు పాల్గొన్నారు.

## బాధితులకు కవర్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశంతో చిన్న చింతకుంట మండల కేంద్రము లోని 4,5,9,14 వార్డులలో పడి పోయిన ఇండ్లను పరిశీలిస్తున్న దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మహమూద్ .అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పంపిన కవర్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇండ్లు పడిన లేదా నివాసానికి అనుకూలంగా లేని వారికి ఎంఎల్ఏ జి.మధుసూదన్ రెడ్డి ఆదేశంతో అధికారులు స్పందించి మండల కేంద్రము లోని బీసీ హాస్టల్, ఉర్దూ మీడియం స్కూల్ లో భోజన వసతి కల్పించారు.ఈ అవకాశాన్ని బాదితులు ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం గ్రామంలో త్రాగు నీటి ఇబ్బందుల కారణంగా అధికారులతో కలిసి గతంలో సరఫరా చేసే వాటర్ బోర్లను గుర్తించి మోటార్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలోమాజీ కో ఆప్షన్ సభ్యులు జాకీర్ ..గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి జి.ప్రతాప్ నాయకులు గంజి బాలరాజు ఎస్.శేఖర్, ఎల్.యం. రాజు .గుండన్న,పార్ల వెంకటేష్, ఎస్ ఆర్ శాంసన్, ఖాజా, రాములు, కృపాకర్, గౌస్, ప్రవీణ్, హరీష్, అహ్మద్, మన్సూర్, రహమతు, శివ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఆనంద్ గౌడ్ సేవలు మరువలేనివి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** మూడు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఆనంద గౌడ్ చేసే సేవలు అమ్రాబాద్ మండలం మరువలేక పోతుంది తన సొంత డబ్బులతో వర్షం నీళ్లు వచ్చి చేరిన దగ్గర శుభ్రం చేయిస్తున్నాడు ప్రజలు ఇబ్బంది లేకుండాఎక్కడైతే ఆగిపోతున్నాయో దాన్ని అన్నిటికీ తన ఖర్చులతో శుభ్రం చేయిస్తున్నాడు అదేవిధంగా అమ్రాబాద్ గ్రామంలో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల కంపల్లి నిరంజన్ అనే రైతు ఇల్లు కూలిపోవడంతో డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే డాక్టర్అనురాధఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు నోముల ఆనంద్ గౌడ్ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయము నిత్యవసర సరుకులు అందియడం జరిగింది అలాగే ప్రతినెల ఆ కుటుంబానికి అవసరపడేనిత్యావసర సరుకులు కిరాణం షాప్ లో చెప్పడం జరిగింది కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ గ్రామ యువకులు పాల్గొనడం జరిగిందిలి

## అచ్చంపేట మండలం మర్లపాడు తండా ప్రజలతో సమావేశమైన ఎమ్మెల్యే, కలెక్టర్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని మర్లపాడు తండాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నీట మునిగిన తండా మరియు పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి.నక్కల గండి బ్యాక్ వాటర్ పూర్తిగా మర్లపాడు తండాను వరద నీరు ముంచెత్తింది.మర్లపాడు తండా ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ బాధావత్సంతో కలిసి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు రావలసిన. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ తదితర విషయాలపై ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలెక్టర్ బాద్ సంతోష్ ను మాట్లాడుతూ మార్లపాడు తండా గ్రామస్తులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరలో ఇప్పించే విధంగా చూస్తామని ఆమె ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డిఓ, తాసిల్దార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పిఎస్ కమిటీ సమావేశం

**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మండలం గణపతి విగ్రహాలను పెట్టే ప్రతి నిర్వాహకులు నేడు అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన కమిటీ సమావేశంలో పాల్గొనాలని ఆలంపూర్ స్టేషన్ అధికారి తెలిపారు. ఈ కమిటీ సమావేశానికి అలంపూర్ సీఐ రవిబాబు హాజరవుతున్నారు అన్నారు. ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో యువకులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిఎస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి తెలిపారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2024-25 సంవత్సరానికి గాను గద్వాల జిల్లా ఎస్సీ/ ఎస్టీ/ బిసి/ మైనారిటీ విద్యార్థుల నుండి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి బి సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్ మరియు రెన్యువల్ విద్యార్థిని/ విద్యార్థులు తమ వివరాలను ఈ పాస్ వెబ్సైట్ లో డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రైవేటు కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల యొక్క వివరాలను నమోదు చేయించాలని అన్నారు. దరఖాస్తు ఫారములను సంబంధిత జిల్లా కార్యాలయంలో ఇవ్వవలసిందిగా తెలిపారు.

## అలుగు పారుతున్న అమరచింత పెద్ద చెరువు
## - హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**అమరచింత, మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అమరచింత మున్సిపాలిటీ లోని పెద్ద చెరువు వరద నీటితో నిండి అలుగు పారుతుంది. పెద్ద చెరువు ఎగువున ఉన్న కొంకనివానిపల్లె, నంద్యాల గ్రామాల నుంచి వరద నీరు రావడంతో నిండుకుండలా వరద నీటితో పెద్ద చెరువు అగుపిస్తుంది. గత రాత్రి నుంచి పెద్ద చెరువు యొక్క అలువుపారి వరద నీరు దిగువన ఉన్న ఆత్మకూరు చెరువుకు వరద నీరు పోవుచున్నది. సోమవారం ఎమ్మెల్యే శ్రీహరి పెద్ద చెరువును సందర్శించి వరద నీటితో చెరువు నిండి అలుగు పారుతుండడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతులందరూ వర్షాకాల పంటలను సమృద్ధిగా పంటలను సాగు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమంకై కృషి చేస్తుందని తెలిపారు. వరద నీటితో చెరువు అలుగు పారుతుండడంతో రైతులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్సై బి. సురేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, శ్యాం కుమార్, ప్రకాశం, రాకేష్ గౌడ్, హరీష్ నాయక్, పోతు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవిలోని రుసూల్ చెరువును పరిరక్షించాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల( బల్మూర్) మేజర్ న్యూస్:** దట్టమైన నల్లమల అడవిలో అత్యంత పురాతనమైన చరిత్ర గల రసూల్ చెరువు పూర్వ వైభవాన్ని తీసుకొని రావడానికి కావలసిన మరమ్మత్తు పనులకు వ్యయ ప్రణాళికలనువెంటనే రూపొందించి ప్రారంభించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులకు ఆదేశించారు. బల్మూర్ మండలంలోని బిళ్ళకల్ గ్రామ పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న రసూల్ చెరువును సోమవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడిలతో కలిసి పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రసూల్ చెరువు నిండుగా అధికమైన నీరు అలుగు ద్వారా పారుతుంది. చెరువు పరిసరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. మరమ్మత్తులు చెరువు చుట్టూ ట్రెక్కింగ్ ఏర్పాట్లకు కావలసిన వ్యయ ప్రణాళికను రూపొందించాలని ఇరిగేషన్ ఏఈ రమేష్ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ చెరువు మరమ్మత్తులు కావలసిన ప్రణాళికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల రసూల్ చెరువును పరిరక్షిస్తూ పర్యాటక రంగంగా అభివృద్ధిపరిచేలా ప్రణాళికలు రూపొంది సంసిద్ధం చేయాలని, అందుకు అటవీశాఖ మంత్రిని చెరువు వద్దకు పిలిచి అనుమతి పొందేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో అటవీశాఖ అధికారులు పనులు చేపట్టేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రసూల్ చెరువు అలుగునుండి నీటి ప్రవాహం సాఫుగా ప్రవహించేలా చెత్తాచెదారాన్ని తొలగించేలా వెంటనే మనుషులతో తొలగించాలని అధికారులకు సూచించారు. దట్టమైన నల్లమల్ల ప్రాంతంలో పర్యాటక రంగంగా అభివృద్ధిపరిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎఫ్డిఓ తిరుమలరావు, డి.ఎస్.పి శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ రమేష్, బల్మూరు తహసిల్దార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి, త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు - జిల్లా కలెక్టర్






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** దివి గ్రామమైన గుర్రంగడ్డ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరించి, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం గద్వాల మండల పరిధిలోని గుర్రంగడ్డ గ్రామాన్ని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బోటు ద్వారా సందర్శించారు. కృష్ణా నదికి మధ్యలో ఉన్న ఈ దివి గ్రామానికి చేరుకొని, గ్రామం అంతా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుర్రంగడ్డ గ్రామ అభివృద్ధి కోసం మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. మీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వాటి పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామని అన్నారు. గుర్రంగడ్డ గ్రామం రవాణా సౌకర్యాల లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకొని, మీకు సురక్షితమైన రవాణా సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో కరెంటు కొరత లేకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని రహదారులు వాటిని త్వరలోనే బాగు చేస్తామని అన్నారు. గ్రామంలోని చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ను త్వరలోనే నియమిస్తామని, గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే సబ్ సెంటర్ కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉంటారని అన్నారు. గ్రామంలోని ఇసుకరీచ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రతతో పాటు, అన్ని సమస్యలను ఎం.పి.డి.ఓ నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. గుర్రంగడ్డ గ్రామం సందర్శన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బోటు ద్వారా తిరిగి బీచ్ పల్లి వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ కర్ణాకర్, డి.యం.హెచ్.ఓ సిదప్ప, డాక్టర్ ఏంజెల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ

### - కౌకుంట్ల ఇస్రంపల్లి వాగు పరిశీలన



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం. నాడు జిల్లాలోని మొదటి అయిన కోలుసా ర్ ప్రాజెక్టుని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ మండల అధికారులు తహసిల్దార్ ఎంపీడీవో బృందంతో కలిసి ప్రాజెక్టు పైకి వెళ్లి పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా అనంతరం అటునుండి. కౌకుంట్ల. ఇస్రంపల్లి మధ్యలో ఉన్న కల్వర్టుపై ఉప్పొంగుతున్న వాగును పరిశీలించరు. వాగు సమీప ప్రాంత ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వయోవృద్ధులు, రైతులు ,గ్రామ ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల తహసిల్దార్ ఎల్లయ్య, దేవరకద్ర తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌకుంట్ల మండల ప్రజలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్ పాడ్ ప్రాజెక్టును సందర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సుధన్ రెడ్డి



**మదనాపురం, మేజర్‌న్యూస్:** మదనపురం మండలంలోని రామన్ పాడ్ జలాశయం వద్ద వరద పరిస్థితిని అధికారులతో కలిసి పరిశీలించి, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మదనపురం మార్కెట్ యార్డ్ పల్లెపాగా ప్రశాంత్, ఎంపీపీ వెంకట్ నారాయణ, మండల ప్రెసిడెంట్ నాగన్న, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, సత్యం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, నవాబ్‌పేట
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757